# రాహుల్ కోసం రాజీలేని పోరాటం చేద్దాం



**శామ్, ఏప్రిల్02(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై అనర్హత వేటుపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఇది భారత ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ గాంధీ భవన్‌లో టిపిసిసి కమిటీ ప్రత్యేక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచల ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో



- అధికార బీజేపీ కుట్రలను రాజకీయంగా ఎదుర్కొంటాం
- భారత ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు
- రాహుల్‌కు మద్దతుగా వచ్చే వివిధ పార్టీల నేతలను స్వాగతిస్తాం
- టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు
- రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ నిర్ణయం

కలిసి ఆయన హాజరయ్యారు. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ మాణిక్ రావు తదితరులు హాజరైన కార్యక్రమంలో ఆందోళనలకు దిశా నిర్దేశం చేసినట్టు నాగా సీతారాములు తెలిపారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేసిన నాటి నుండి ఏప్రిల్ 30 తేది వరకు రాష్ట్ర, దేశవ్యాప్తంగా ఆందోళనలను అధిష్టానం సిద్ధం చేసిందని తెలిపారు. మీడియా సమావేశాలు, సోషల్ మీడియా ప్రచారం అదేవిధంగా సభలు, సత్యాగ్రహాలు, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాహుల్ లోక్‌సభ సభ్యత్వం రద్దుపై రాజకీయంగా, న్యాయపరంగా పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. అనర్హత వేటు చర్య రాజకీయ ప్రతీకారంలో భాగమే తప్ప మరేమీ కాదని కేంద్రం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితులపై వాస్తవాలు మాట్లాడుతున్నందుకు రాహుల్‌పై అనర్హత వేటు వేయడానికి బీజేపీ అన్నివిధాలుగా ప్రయత్నాలు చేసిందని అన్నారు. 'వాస్తవాలు మాట్లాడుతున్నందుకు, రాజ్యాంగం, ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నందుకు రాహుల్‌ను లోక్‌సభ సభ్యత్వం నుంచి తప్పించారుని పేర్కొన్నారు. రాహుల్‌పై అనర్హత వేటు నేపథ్యంలో తదుపరి వ్యూహంపై కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్వర్యంలో పార్టీ సీనియర్ నేతలు భేటీ అయ్యారని పేర్కొన్నారు. పెద్దయెత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకొన్నారని, కాంగ్రెస్ అనుబంధ



సంఘాలతో కలిసి కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. రాహుల్ గాంధీపై కావాలనే అనర్హత వేటు వేశారనే అంశాన్ని ప్రజలకు చెబుతామని పేర్కొన్నారు. రాహుల్ నోరు కట్టేసేందుకు కేంద్రంలోని బీజేపీ మెరుపు వేగంతో కదిలిందని విమర్శించారు. రాహుల్‌కు మద్దతుగా వచ్చే వివిధ పార్టీల నేతలను స్వాగతిస్తామని, విపక్షాలతో కలిసి బీజేపీ పై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే లకు నియోజకవర్గ పరిస్థితులను వివరించినట్లు ఆయన తెలిపారు.



# జిల్లా ఫోటోగ్రాఫర్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**శామ్, ఏప్రిల్02(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం బూడిదగడ్డ ఏరియాలో స్థానిక శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు శ్రీనాథరాజు వెంకటపతి రాజు అధ్యక్షతన





జిల్లా ఫోటోగ్రాఫర్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్స్‌కి అభినందనలు శుభాకాంక్షల్ను తెలియజేసినారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ ఈ కార్యక్రమంను పిల్లల ఆశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ఫోటోగ్రాఫర్స్ అన్ని వర్గాలకు అతి చేరువుగా సేవలందిస్తూ వారి అభివృద్ధికై సంఘ బలోపేతానికై పాటుపడుతూ ఉన్నారని కొనియాడారు.

జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడి ఈరోజుకి ఆరు సంవత్సరాలు పూర్తవుతుందని, ఈ ఆరు సంవత్సరాల ఫోటోగ్రాఫర్స్ కుటుంబాలకి అన్ని విధాలా చేయూతనిస్తూ సంఘ సభ్యులు అందరినీ ఏకం చేసి అందరం కలిసికట్టుగా ఉంటున్నామని అన్నారు. చనిపోయిన ఫోటోగ్రాఫర్స్ మిత్రుల కుటుంబాలకి ఆర్థిక సహాయం కూడా చేస్తూ అందరికీ మనం ఉన్నాం అని, ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల వారు ఐకమత్యంతో ఉండి మంచి ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని భవిష్యత్తులో అందరూ కలిసికట్టుగా ఉండి మన సంఘాన్ని బలోపేతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల రాజేష్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు ఆడిచర్ల గణేష్ కోశాధికారి సుశీల్ గడ్డం ప్రభాకర్ ప్రవీణ్ సందీప్ శ్రీనివాస్ దేవి శ్రీను రజనీకాంత్ లక్ష్మణ్ శ్రీనాథ్ హైమద్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

